# ప్రతిభ
## గ్రూప్స్ ప్రత్యేకం

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడు?

## వార్తల్లో అంశాలు - మహిళలు

**1.** 2017 ఫిబ్రవరి 10, 11, 12 తేదీల్లో జాతీయ మహిళా పార్లమెంట్ సదస్సు ఎక్కడ జరిగింది?
1) అమరావతి 2) హైదరాబాద్
3) న్యూఢిల్లీ 4) తిరుపతి

**2.** 2016 మార్చి 5, 6 తేదీల్లో చట్టసభ సభ్యుల జాతీయ సదస్సు ఎక్కడ జరిగింది?
1) అమరావతి 2) హైదరాబాద్
3) న్యూఢిల్లీ 4) తిరుపతి

**3.** ప్రపంచవ్యాప్తంగా పార్లమెంట్‌లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్న 193 దేశాల్లో భారత్ స్థానం ఎంత? (2017 మార్చి 17 న వెలువడిన నివేదిక ప్రకారం)
1) 146 2) 147 3) 148 4) 145

**4.** చట్టసభల్లో అత్యధిక మహిళలు ఉన్న దేశం?
1) రువాండా 2) న్యూజిలాండ్
3) నార్వే 4) ఫిన్లాండ్

**5.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
1) మార్చి 8 2) ఏప్రిల్ 8
3) ఫిబ్రవరి 8 4) సెప్టెంబరు 8

**6.** మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని చేసిన తీర్మానాన్ని ఏ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) ఆంధ్రప్రదేశ్

**7.** ఇటీవల ఆమోదించిన ప్రసూతి ప్రయోజన బిల్లు ప్రకారం మహిళలకు ప్రసూతి సెలవులను 12 వారాల నుంచి ఎన్ని వారాలకు పెంచారు?
1) 20 2) 22 3) 24 4) 26

**8.** ప్రసూతి ప్రయోజన చట్టం (Maternity benfit act) ను ఏ సంవత్సరంలో రూపొందించారు?
1) 1971 2) 1981 3) 1961 4) 1991

**9.** మహిళలకు అత్యధిక ప్రసూతి సెలవులు ఇస్తున్న దేశం?
1) ఫిన్లాండ్ 2) భారత్
3) నార్వే 4) అమెరికా

**10.** మహిళలపై లైంగిక హింస నిరోధానికి సుప్రీంకోర్టు ఏ కేసులో మార్గదర్శక సూత్రాలను వెలువరించింది?
1) బేగ్ బేగం 2) మేనకా గాంధీ
3) విశాఖ 4) మోహినీ జైన్

**11.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I అంశం | జాబితా - II ఏర్పాటైన సంవత్సరం |
|---|---|
| A) జాతీయ మహిళా కమిషన్ | I) 1992 |
| B) కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ | II) 2006 |
| C) మహిళా సాధికారతా జాతీయ విధానం | III) 2001 |
| D) మహిళా సాధికారతా జాతీయ మిషన్ | IV) 2010 |

1) A-I, B-II, C-III, D-IV
2) A-I, B-II, C-IV, D-III
3) A-II, B-I, C-IV, D-III,
4) A-II, B-I, C-III, D-IV

**12.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I పథకం | జాబితా - II ఉద్దేశం |
|---|---|
| A) దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లో మహిళల పేరున ఉచితంగా ఎల్‌పీజీ కనెక్షన్లు | I) ప్రధానమంత్రి ఉజ్వల యోజన |
| B) గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాల నివారణ | II) ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ |
| C) బాలికా శిశు రక్షణ, బాలికా శిశు విద్య | III) సబల |
| D) వయోజన బాలికలకు సాధికారత కల్పించడం | IV) బేటీ బచావో, బేటీ పడావో |

1) A-I, B-II, C-III, D-IV
2) A-I, B-II, C-IV, D-III
3) A-II, B-I, C-III, D-IV
4) A-II, B-I, C-IV, D-III

**13.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I పథకం | జాబితా - II సంవత్సరం |
|---|---|
| A) బేటీ బచావో బేటీ పడావో | I) 2015 |
| B) ప్రధానమంత్రి ఉజ్వల యోజన | II) 2016 |
| C) సుకన్య సమృద్ధి యోజన | III) 2013 |
| D) అహింసా మెసెంజర్ పథకం | IV) 2014 |

1) A-I, B-II, C-I, D-III
2) A-I, B-I, C-II, D-III
3) A-II, B-I, C-I, D-III
4) A-II, B-III, C-III, D-I

**14.** 'పేద గర్భిణుల కోసం ఉద్దేశించిన 'అమ్మ ఒడి' పథకం తెలంగాణలో ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జూన్ 2 2) 2017 జూన్ 1
3) 2017 జనవరి 1 4) 2017 జులై 1

**15.** అమ్మ ఒడి పథకంలో భాగంగా పేద గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు చేయించుకుంటే ప్రోత్సాహక నగదు బహుమతిగా ఎంత మొత్తం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది?
1) రూ. 8 వేలు 2) రూ. 10 వేలు
3) రూ. 12 వేలు 4) రూ. 15 వేలు

**16.** సరైన వ్యాఖ్యలను గుర్తించండి.
A) అమ్మ ఒడి పథకంలో భాగంగా బాలింతలు, పుట్టిన నవజాత శిశువుల సంరక్షణ కోసం 16 రకాల వస్తువులతో కూడిన కిట్లను అందచేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి 'కేసీఆర్ కిట్లు' అని నామకరణం చేశారు.
B) ఆడపిల్ల జన్మిస్తే 12 వేలకు అదనంగా మరో వెయ్యి రూపాయలు చెల్లిస్తారు.
1) A మాత్రమే 2) B మాత్రమే
3) A, B 4) రెండూ కావు

**17.** బేటీ బచావో బేటీ పడావో పథకానికి కేంద్ర బడ్జెట్‌లో ఎంత మొత్తం కేటాయించారు?
1) రూ. 100 కోట్లు 2) రూ. 150 కోట్లు
3) రూ. 200 కోట్లు 4) రూ. 75 కోట్లు

**18.** ఎస్సీ, ఎస్టీలు, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి కేంద్రం తాజా బడ్జెట్‌లో 'స్టాండప్ ఇండియా' పథకం కింద ఎంత మొత్తం కేటాయించింది?
1) రూ. 300 కోట్లు 2) రూ. 400 కోట్లు
3) రూ. 500 కోట్లు 4) రూ. 600 కోట్లు

**19.** పేద మహిళలకు వారి పేరు మీద ఎల్‌పీజీ కనెక్షన్లను అందించడానికి తాజా బడ్జెట్‌లో ఎంత మొత్తం కేటాయించారు?
1) రూ. 2000 కోట్లు 2) రూ. 1000 కోట్లు
3) రూ. 1500 కోట్లు 4) రూ. 500 కోట్లు

**20.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ పథకంలో భాగంగా సామాజిక సమస్యల పరిష్కారానికి మరింత సాంకేతికతను జోడించేలా అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు?
1) ఇస్నిప్ 2) ప్రసాద్ 3) అమృత్ 4) ప్రగతి

**21.** ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న 'అన్న అమృతహస్తం' పథకం ఉద్దేశం ఏమిటి?
1) గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడం
2) 35 ఏళ్లు నిండిన మహిళలకు సంపూర్ణ వైద్య పరీక్షలు
3) మహిళలపై జరుగుతున్న అత్యాచారాల నివారణ
4) ప్రసవ మరణాలను తగ్గించడం

**22.** ఏ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2013 మే తర్వాత జన్మించిన బాలబాలికలకు 21 సంవత్సరాలు వచ్చే వరకు వివిధ దశల్లో ఆర్థిక సహాయం అందిస్తుంది?
1) అన్న అమృత హస్తం 2) మా ఇంటి మహాలక్ష్మి
3) అన్న దీవెన 4) ఇస్నిప్

**23.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I పథకం | జాబితా - II సంవత్సరం |
|---|---|
| A) డ్వాక్రా | I) 1993 |
| B) మహిళా సమృద్ధి యోజన | II) 1982 |
| C) జననీ సురక్షా యోజన | III) 2007 |
| D) ఉజ్వల | IV) 2005 |

1) A-I, B-II, C-III, D-IV
2) A-I, B-II, C-IV, D-III
3) A-I, B-IV, C-III, D-II
4) A-II, B-I, C-III, D-IV

**24.** కింది ఏ కేసులో సుప్రీంకోర్టు మహిళలపై అత్యాచారం కేసుల్లో విచారణపై మార్గదర్శక సూత్రాలను జారీ చేసింది?
1) ఢిల్లీ డొమెస్టిక్ వర్కింగ్ వుమెన్స్ ఫోరమ్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1995)
2) విశాఖ స్వచ్ఛంద సంస్థ Vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ (1997)
3) సరళా ముద్గల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1995)
4) షాబానో Vs మహ్మద్ అహ్మద్‌ఖాన్ (1986)

**25.** కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి ఎప్పుడు ఏర్పాటైంది?
1) 1952 2) 1953 3) 1954 4) 1955

**26.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I పథకం | జాబితా - II ఉద్దేశం |
|---|---|
| A) ఉజ్వల | I) మహిళల్లో పొదుపును ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక స్వావలంబన |
| B) క్రష్ | II) మహిళల అక్రమ రవాణా నిరోధం |
| C) కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ | III) పేదింటి ఆడపిల్లలకు వివాహ ఖర్చు |
| D) డ్వాక్రా | IV) పేదరికంలో ఉండి, ఉపాధి కోసం పని చేసే తల్లుల కోసం |

1) A-II, B-IV, C-III, D-I
2) A-II, B-IV, C-I, D-III
3) A-IV, B-II, C-III, D-I
4) A-IV, B-II, C-I, D-III

**27.** తెలంగాణలో కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ పథకం ద్వారా అందించే మొత్తాన్ని తాజా బడ్జెట్‌లో రూ. 51,000 ల నుంచి ఎంతకు పెంచారు?
1) రూ. 75,000 2) రూ. 60,000
3) రూ. లక్ష 4) రూ. 75,116

**28.** ఒంటరి మహిళలకు వెయ్యి రూపాయల జీవన భృతి కల్పిస్తున్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ
3) కర్ణాటక 4) గుజరాత్

**29.** పురుషులతోపాటు డ్రైవింగ్ వృత్తిలో మహిళలను ప్రోత్సహించేందుకు 'షి ఆటో' పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014 2) 2015 3) 2016 4) 2017

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net



రచయిత
- షేక్ పీర్ సాహెబ్
విషయ నిపుణులు

**30.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I అంశం | జాబితా - II వ్యక్తి |
|---|---|
| A) జాతీయ మహిళా కమిషన్ ప్రస్తుత ఛైర్‌పర్సన్ | I) లలితా కుమార మంగళం |
| B) మొదటి జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ | II) జయంతీ పట్నాయక్ |
| C) ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ | III) నన్నపనేని రాజకుమారి |
| D) కేంద్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి | IV) మేనకా సంజయ్‌గాంధీ |

1) A-I, B-II, C-III, D-IV
2) A-II, B-IV, C-I, D-III
3) A-IV, B-II, C-III, D-I
4) A-IV, B-II, C-I, D-III

**31.** జాతీయ మహిళా కమిషన్‌కు సంబంధించి సరైన వ్యాఖ్యలను గుర్తించండి.
A) కమిషన్ ఛైర్మన్, సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.
B) వీరి పదవీకాలం 3 సంవత్సరాలు.
C) కమిషన్ సివిల్ కోర్టు హోదాను కలిగి ఉంటుంది.
D) ఇది చట్టబద్ధమైన సంస్థ
1) A, B, C మాత్రమే 2) B, C, D మాత్రమే
3) A, C, D మాత్రమే 4) A, B, C, D

**32.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I చట్టం | జాబితా - II చేసిన సంవత్సరం |
|---|---|
| A) మహిళల అమర్యాదకర వర్ణన నిరోధ చట్టం | I) 1986 |
| B) నిర్భయ చట్టం | II) 2013 |
| C) గృహహింస నిరోధక చట్టం | III) 2005 |
| D) బాల్య వివాహాల నిషేధ చట్టం | IV) 2006 |

1) A-II, B-I, C-III, D-IV
2) A-I, B-II, C-III, D-IV
3) A-I, B-II, C-IV, D-III
4) A-IV, B-I, C-II, D-III

**33.** వివాహ సందర్భంలో వధువు తండ్రి నుంచి లేదా దగ్గర బంధువుల నుంచి వరుడు లేదా అతడి తరపు వారు ఏ రూపంలోనైనా కట్నం తీసుకోకూడదనే వరకట్న నిషేధ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
1) 1961 2) 1971 3) 1984 4) 1956

★ కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I అంశం | జాబితా - II రాజ్యాంగ నిబంధన |
|---|---|
| A) మహిళలకు ప్రత్యేక మినహాయింపులు | I) 15 (3) |
| B) పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు | II) 39 (a) |
| C) స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం | III) 39 (d) |
| D) మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలను విడనాడాలి | IV) 51 A (e) |

1) A-I, B-II, C-III, D-IV 2) A-I, B-II, C-IV, D-III
3) A-II, B-I, C-III, D-IV 4) A-II, B-I, C-IV, D-III

జవాబు: 1

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-1 | 8-3 | 15-3 | 22-2 | 29-2 |
| 2-3 | 9-3 | 16-3 | 23-2 | 30-1 |
| 3-3 | 10-3 | 17-1 | 24-1 | 31-4 |
| 4-1 | 11-1 | 18-3 | 25-2 | 32-2 |
| 5-1 | 12-2 | 19-1 | 26-1 | 33-1. |
| 6-4 | 13-1 | 20-1 | 27-4 | |
| 7-4 | 14-1 | 21-1 | 28-2 | |